### రెండు కుటుంబాల మధ్య చిచ్చు పెట్టిన కుర్‌కురే..

హైదరాబాద్, రూ.5 రూపాయల కుర్‌కురే (కుర్కురే) కోసం రెండు కుటుంబాల మధ్య పెద్ద గొడవ జరిగింది (రెండు కుటుంబాల మధ్య గొడవ). ఈ ఘర్షణలో పదుల సంఖ్యలో గాయపడగా.. అరెస్ట్ భయంతో కొందరు గ్రామం నుంచి పరారయ్యారు. ఈ కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకుంది. దావణగెరె తాజాగా చన్నగిరి తాలూక హెున్నెబాగి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం మొదలైన ఈ గొడవ రెండు రోజుల వరకూ కొనసాగింది. గ్రామానికి చెందిన అతీఫ్ ఉల్లా కుటుంబం స్థానికంగా కిరాణ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తుంటుంది. వారి దుకాణానికి దగ్గరలోనే రోడ్డు పక్కన సద్దాం కుటుంబం హెూటల్ నడుపుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం సద్దాం కుటుంబానికి చెందిన చిన్న పిల్లలు.. అతీఫ్ దుకాణంలో కుర్‌కురే ప్యాకెట్ కొనుగోలు చేశారు. అయితే, గడువు దాటిన కుర్‌కురే అమ్మారంటూ సద్దాం కుటుంబం అతీఫ్ కుటుంబంతో గొడవకు దిగింది. ఇది కాస్తా ఘర్షణకు దారి తీసింది.ఇరు వర్గాలను కొట్టుకునే వరకు వెళ్లారు. రెండు వాహనాల్లో వచ్చిన సుమారు 30 మంది దుకాణంలోకి ప్రవేశించి ధ్వంసం చేశారు. ఈ ఘటనతో గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ సుమారు 10 మంది గాయపడ్డారు.


# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :262 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 25-12-2024 | పేజీలు:4 వెల: 2.00


## కేసీఆర్,హరీష్‌రావులకు హైకోర్టులో ఊరట



హైదరాబాద్, డిసెంబర్ 24: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్‌రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుకు గురవడంపై దాఖలైన పిటిషన్‌పై భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను న్యాయస్థానం సస్పెండ్ చేసింది. అలాగే ఫిర్యాదు దారుడికి కోర్టు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను వచ్చే నెల (జనవరి) 7వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.కాగా.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై కేసీఆర్, హరీష్ రావులకు భూపాలపల్లి జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై రాజలింగం అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై ఈరోజు (మంగళవారం) హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

## అల్లు అర్జున్‌పై పెట్టిన కేసు చాలా చిన్నది

హైదరాబాద్,సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఉదయం 11 గంటలకు విచారణకు రావాలంటూ పోలీసులు నోటీసులు పంపగా.. అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకోని ఏసీపీ ముందు విచారణకు హాజరయ్యాడు. అల్లు అర్జున్‌తో పాటు అతడి మామ చంద్రశేఖర్, ఆయన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ బన్నీ వెంట స్టేషన్‌కు వెళ్లారు. ఇదిలావుంటే తాజాగా సంధ్య థియేటర్‌కు ఘటనకు సంబంధించి బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్పందించాడు.సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని పెద్దగా చేస్తుందని రఘునందన్ రావు ఆరోపించాడు. అల్లు అర్జున్‌పై పెట్టిన కేసు చాలా చిన్నది. ఇది రాష్ట్రంలోని ఇతర చిన్న కేసుల్లాంటిదే. ఈ తొక్కిసలాట ఘటనలో ఆ నటుడి పాత్ర ఎంత వరకు ఉంది.. లేదా పోలీసుల పాత్ర ఎంత వరకు ఉంది. అసలు ఈ ఘటన జరగడానికి పోలీసుల పాత్ర ఎంత వరకు ఉంది.. థియేటర్ యాజమాన్యం బాధ్యత ఎంతవరకు ఉంది. ఇందులో ఎవరు విఫలమయ్యారో అనే దానిపై చూడాలి. ఈ కోణంలో చూడటం మానేసి.. ఒక నటుడిని అరెస్ట్ చేసి ఈ ఘటనలో తెలంగాణ ప్రజలను ప్రభుత్వం బ్లేమ్ చేస్తుంది. ఈ కేసుకి సంబంధించి ప్రభుత్వం కావాలని సెన్సేషన్ చేస్తుంది. అల్లు అర్జున్‌ని మీడియా ముందుకు రావోద్దని తెలిపిన పోలీసులు వారు ఎలా మీడియా ముందుకు వచ్చారు. అంటూ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈ కేసులో కఠిన చర్యలు తీసుకోవద్దని పోలీసులకు నా విన్నపం. కోర్టు ఇప్పటికే 30 రోజుల బెయిల్ ఇచ్చినందున పోలీసులు ఏ వ్యక్తిపైనా ప్రతీకారం తీర్చుకోకూడదు. అంటూ రఘునందన్ రావు చెప్పుకోచ్చాడు.




## రౌడీయిజం ప్రోత్సాహించే చిత్రాలకు అనుమతులొద్దు ...

హైదరాబాద్: రౌడీయిజం ప్రొత్సహించే చిత్రాలకు సెన్సార్ సర్టిఫికెట్ నిరాకరించాలని అభిప్రాయపడ్డారు సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు. ఇదే క్రమంలో సామాజిక సందేశాత్మక చిత్రాలకు సెన్సార్ బోర్డు అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడుతున్నదని ఆరోపించారు.. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను నేటి ఉదయం కూనంనేని పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ఆయన ధైర్యం చెప్పారు..అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, శ్రీతేజ పరిస్థితి కొంత విషమంగా ఉన్నప్పటికీ వైద్యుల నిరంతర పర్యవేక్షణలో క్రమక్రమంగా కోటుకుంటున్నాడని తెలిపారు. పోలీసులు సంధ్య థియేటర్ వద్ద సకాలంలో స్పందించి శ్రీ తేజకు సీపీఆర్ చేయడంతో బాబు ప్రాణాలు దక్కాయని వైద్యులు చెప్పారు.ఇక సంధ్య థియేటర్ తొక్కిసలాట అంశం సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య వివాదంగా మారిందన్నారు. ఇటువంటి ఘటనలను రాజకీయం చేయడం మానుకోవాలని ఇరు వర్గాల హితవు పలికారు.. ఇక సినిమా రంగంలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. సినిమాల్లో విలన్లను హీరోలుగా చిత్రీకరించే పద్ధతిలో మార్పు రావాలన్నారు కూనమనేని.. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారని, దీనిని మరింత పెద్దది చేయవద్దని కోరారు.. బౌన్సర్లు గూండాల మాదిరిగా వ్యవహరించడం మూలంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ . ఈ బౌన్సర్ల వ్యవస్థను రద్దు చేయాలని కమ్యూనిస్టు పార్టీ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన విజ్ఞప్తి చేశారు.




## అంబేద్కర్‌ను అత్యధికంగా గౌరవించిన పార్టీ బీజేపీ



అమరావతి,డా.బీఆర్ అంబేద్కర్‌ను అత్యధికంగా గౌరవించిన పార్టీ బీజేపీ అని రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి అన్నారు. రాజ్యాంగం, అంబేద్కర్‌ను బీజేపీ ఎన్నడూ అగౌరపరచదన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తుందని బీజేపీపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. అంబేద్కర్ తమ నాయకుడని చెబుతున్న కాంగ్రెస్.. ఎందుకు భారత రత్న ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. వాజ్‌పేయీ హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చిన ఘనత తమ పార్టీది అని పురందరేశ్వరి పేర్కొన్నారు. అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో పురందేశ్వరి స్పందించారు. రాజమండ్రిలో ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి మీడియాతో మాట్లాడుతూ 'బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అమితంగా గౌరవించిన పార్టీ బీజేపీ. ఎన్నికల సమయంలో బీజేపీ రాజ్యాంగంను ఎత్తివేస్తుందని కాంగ్రెస్ దుష్ప్రచారం చేసింది. పార్లమెంట్లో అమెండిమెంట్ (సవరణలు) ద్వారా రాజ్యాంగం మార్చడం వీలవుతుంది. బీజేపీ అధికారంలో ఉన్నకాలంలో ఎప్పుడు రాజ్యాంగం స్వలాభం కోసం మార్చలేదు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమెండిమెంట్స్ చేసాము. కాంగ్రెస్ పార్టీ ఉపయోగపరంగా రాజ్యాంగాన్ని మార్చింది. అంబేద్కర్‌కు భారత్ రత్న ఇవ్వాలని కాంగ్రెస్‌కి తట్టలేదు. బీజేపీ ప్రభుత్వంలోనే అంబేద్కర్‌కు భారత్ రత్న ప్రకటించాము. అంబేద్కర్‌ను రెండుసార్లు కాంగ్రెస్ అమానించింది. గతంలో అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవనివ్వలేదు. కాంగ్రెస్ చర్యలతో అంబేద్కర్ మానసికంగా కుంగిపోయారు' అని అన్నారు.'హిందూ బిల్, యూనిఫాం సివిల్ కోర్టు బిల్ ప్రవేశపెట్టాం. రాహుల్ గాంధీ అంబేద్కర్ చిత్రపటానికి మాల వెయ్యలేదు. ప్రజా సమస్యలు చర్చించే దేవాలయంలో కాంగ్రెస్ అడ్డుకుంటుంది. బీజేపీ ఎన్నడూ రాజ్యాంగాన్ని ఉల్లంగించలేదు, మార్చాలన్న భావన లేదు. గతంలో ఆర్టికల్ 356ని రద్దును తీవ్రంగా వ్యతిరేకించారు. అప్రజాస్వామికంగా ప్రభుత్వం రద్దు చేసే చట్టం ఆర్టికల్ 356. జమిలి ఎన్నికల బిల్లు లోక్ సభలో చర్చించడం జరిగింది. జేపీసీ వెయ్యడం జరిగింది. విధివిధానాలు రూపొందించి బిల్లు ప్రవేశ బెట్టడం జరుగుతుంది' అని ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి పేర్కొన్నారు.

## ముగిసిన అల్లు అర్జున్ విచారణ..



హైదరాబాద్ :సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ తో పోలీసుల విచారణ పూర్తి అయింది.. ఈ కేసు విచారణకు నేడు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ రావాల్సిందిగా పోలీస్ లు అందజేసిన నోటిస్ తో తన న్యాయవాదితో కలసి అల్లు అర్జున్ హాజరయ్యారు.. ఈ క్రమంలోనే ఎసిపి,సెంట్రల్ డిసిపి లు అల్లు అర్జున్ ను విచారించారు.. ఘటనపై ఆయనను ప్రశ్నించారు.. దాదాపు రెండు గంటల పాటు అల్లుఅర్జున్ విచారణను ఎదుర్కొన్నారు. అల్లు అర్జున్ స్టేట్మెంట్ ను పోలీసులు రికార్డ్ చేశారు. అనంతరం ఆయన తన నివాసానికి బయలుదేరి వెళ్లిపోయారు..కాగా, పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా ఈనెల 4న సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట జరిగి రేవతి మరణించగా..ఆమె కుమారుడు శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ కేసులో అల్లు అర్జున్ సహా మొత్తం 18 మందిపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.ఈనెల 13వ తేదీన ఉదయం అల్లు అర్జున్ ను అరెస్టు చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో చంచల్ గూడ జైలుకు తరలించగా..హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు అవ్వడంతో 14వ తేదీన జైలు నుంచి విడుదలయ్యాడు.కేసు దర్యాప్తులో ఉండగానే కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా మూడు రోజుల కింద అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారు. పోలీసులు తనపై అవాస్తవాలు నమోదు చేశారంటూ అల్లు అర్జున్ ఆరోపించారు. ఈ తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేదని చెప్పే ప్రయత్నం చేశాడు. కేసుపై సమగ్ర దర్యాప్తు చేపట్టిన పోలీసులు అల్లు అర్జున్ కన్ ఫెషన్ స్టేట్ మెంట్ రికార్డు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగానే మంగళవారం ఉదయం ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎదుట హాజరవ్వాలని సోమవారం పోలీసులు నోటీసులు పంపించారు. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ విచారణకు హాజరయ్యారు.. ఎసిపి రమేష్ కుమార్ , సెంట్రల్ జోన్ డిసిపి, సిఐ రాజు లు అల్లు అర్జున్ ను న్యాయవాది అశోక్ రెడ్డి సమక్షంలో విచారించారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్ ఎంపికలో సరైన విధానాన్ని పాటించలేదు..

హైదరాబాద్,జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఛైర్‌పర్సన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్‌ను ఎంపిక అయ్యారు.అయితే, ఛైర్మన్ ఎంపికలో సరైన విధానాన్ని పాటించలేదని కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. ఈ ఎంపిక ప్రక్రియ ప్రైమరీ స్థాయిలోనే లోపభూయిష్టంగా కొనసాగిందని అసమ్మతిని ఏఐసీసీ చీఫ్ ఖర్గే వ్యక్తం చేసింది. కాగా, ఇలాంటి అంశాల్లో పరస్పర సంప్రదింపులతో పాటు ఏకాభిప్రాయం లాంటి సంప్రదాయాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. చట్టబద్ధమైన ఆందోళనలను పక్కన పెట్టి, పేర్లను ఖరారు చేయబడానికి సంఖ్యాపరమైన మెజార్టీపై ఆధారపడిందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అయితే, ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్ గా విధులు నిర్వహించిన జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా 2024 జూన్ 1వ తేదీన పదవీ విరమణ చేశారు. ఇక, సభ్యురాలు విజయభారతీ సయానీ ప్రస్తుతం తాత్కాలిక ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. కొత్త ఛైర్‌పర్సన్ ఎంపికపై డిసెంబర్ 18న ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో జస్టిస్ రామసుబ్రమణియన్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే, సభ్యులుగా ప్రియాంక్ కనూంగో, డాక్టర్ జస్టిస్ బిద్యుత్ రంజన్ షడంగిలను కేంద్రం ఎంపిక చేసింది.



## శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం

హైదరాబాద్,డిసెంబర్ 24: భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.



## ఎన్డీఏతో నితీష్ వెళ్తారా? లేదా? అమిత్ షా వ్యాఖ్యల అర్థమేంటి?



బీహార్ :వచ్చే ఏడాదిలోనే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్‌లో బీహార్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే అన్ని పార్టీలు సన్నద్ధమవుతు న్నాయి.అయితే జేడీయూ ఎన్డీఏ కూటమిలో భాగం ఉంది. నితీష్‌కుమార్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అయితే ఇటీవల కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అభ్యర్థి లేకుండా ఎన్డీఏ ఎన్నికల్లో పోటీ చేయగలదా అని అడిగిన ప్రశ్నకు "మేము కలిసి కూర్చుని నిర్ణయిస్తాం. మేము నిర్ణయం తీసుకున్న తర్వాత మీకు తెలియజేస్తాము" అని అమిత్ షా గూఢమైన సమాధానం ఇచ్చారు. అమిత్ షా వ్యాఖ్యలు రాజకీయ చర్చలకు దారి తీసింది.2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్‌కుమార్ ఎన్డీఏకు నాయకత్వం వహిస్తారా? లేదా? అన్న చర్చ మొదలైంది. రాజకీయ ఊహాగానాల కు తెరలేపింది. అయితే తాజాగా హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో జరిగిన రెండు రోజుల కమిటీ సమావేశంలో బీజేపీ కోర్ కమిటీ క్లారిటీ ఇచ్చింది. ఊహాగానాలకు తెరదించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు నితీష్ కుమార్ నాయకత్వం వహిస్తారని కమలనాథులు ధృవీకరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. నితీష్ కుమార్‌కు కూటమి మద్దతుగా ఉంటుందని తేల్చిచెప్పారు. నితీష్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్నికల్లో కలిసి ముందుకు సాగాలని కోర్ కమిటీ ఏకగ్రీవంగా అంగీకరించిందని ఆయన చెప్పారు. ఇందులో ఎలాంటి సందేహాలు ఉండవని.. నితీష్ కుమారే ముఖ్యమంత్రి అభ్యర్థిని తేల్చి చెప్పారు.ఇదే వైఖరిని ఇతర సీనియర్ నేతలు కూడా సమర్థించారు. నితీష్ కుమార్ తమ నాయకుడని, ఎలాంటి గందరగోళం లేదని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. ఐదు కూటమి భాగస్వాములు దీనిపై ఏకాభిప్రాయంతో ఉన్నట్లు వెల్లడించారు. హిందుస్థానీ అవామ్ మోర్చా కూడా నితీష్ కుమార్‌కు మద్దతు ఇచ్చింది. 2025 ఎన్నికల్లో నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ పోటీ చేస్తుందని కేంద్ర మంత్రి, హెచ్ఏఎం-ఎస్ నేత జితన్‌రామ్ మాంఝీ పేర్కొన్నారు.

# శబరిమల మండల పూజకు ఏర్పాట్లు పూర్తి

శబరిమల, శబరిమల అయ్యప్ప మండల పూజకు సన్నాహాలు పూర్తయినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఏడీఎం అరుణ్ నాయర్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో అయ్యప్ప దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏర్పాట్లపై సమీక్షించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జీఎస్‌పీ గోయల్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ జీ విజయన్, శబరిమల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బీ మురారి బాబు సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల పూజ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. నవంబరు 16న ప్రారంభమైన మండల పూజ సీజన్, డిసెంబరు 26న సన్నిధానంలో జరిగే ప్రత్యేక పూజతో ముగియనుంది. ఈ క్రమంలో తొలుత అయ్యప్ప స్వామిని 'తంకా అంకి'తో అలంకరించిన తర్వాత, పవిత్రమైన బంగారు వస్త్రాన్ని ఉత్సవ ఊరేగింపుతో ఆలయానికి తీసుకొస్తారు. తర్వాత మండల పూజ నిర్వహిస్తారు. తంకా అంగి దీపారాధన, మండల పూజ సందర్భంగా డిసెంబర్ 22 నుంచి అయ్యప్ప దర్శనానికి భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఓ విద్యాసంస్థలకు సెలవులు కావడం వల్ల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉ ందని అంచనా వేస్తున్నారు. భక్తులు ప్రశాంతంగా అయ్యప్పను దర్శించుకునేలా ఏర్పాట్లు చేశాలని ఏడీఎం అధికారులను ఆదేశించారు. "రానున్న రోజుల్లో శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది. మండల పూజలు, తంకా అంగి ఊరేగింపు సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల ప్రతినిధులు బాగా పనిచేయాలి. చాలా అప్రమత్తంగా ఉండాలి. మండల పూజ, మకరవిళక్కు సమయంలో రద్దీని తగ్గించడానికి నిష్క్రమణ మార్గాలు అన్ని సమయాల్లో తెరిచి ఉంచాలి. అదనపు భద్రత కోసం సన్నిధానం వద్ద ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని మోహరించాలి. సన్నిధానం వద్ద మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నిషేధించాలి. ఈ నిబంధన అమల్లో ఉన్నా చాలా మంది ఉ ల్లంఘిస్తున్నారు. అందుకే పలు భాషల్లో ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు పెట్టాలి. రద్దీని దృష్టిలో ఉంచుకుని హోటళ్లలో గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయకుండా నిరోధించాలి. అగ్నిమాపక దళం అన్ని సంస్థలకు హెచ్చరికలు జారీ చేస్తుంది" అని సన్నిధానం స్పెషల్ పోలీస్ అధికారి బీ కృష్ణకుమార్ తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకుండా ఉండేలా కఠినమైన తనిఖీలు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బుధవారం సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు వాడిన 22 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. చికెన్ పాక్స్ నివారణ మందులు పంపిణీ జరుగుతోందని హోమియోపతి శాఖ అధికారులు వెల్లడించారు. మరోవైపు, 12వ మలుపు వద్ద లైటింగ్ సమస్యను పరిష్కరించినట్లు కేఎస్ఈబీ అసిస్టెంట్ ఇంజనీర్ పేర్కొన్నారు. వృద్ధులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. మరోవైపు, మండల, మకరవిళక్కు తీర్థయాత్ర సీజన్ లో హోల్డింగ్ పాయింట్లు వద్ద అన్నదానం కోసం శబరిమల యాత్రికుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని ట్రావెన్ కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ)ని కేరళ హైకోర్టు ఆదేశించింది. తీర్థయాత్రల సీజన్‌లో టీడీబీ పరిధిలోని ఆలయాల్లో అన్నదానం పొందే యాత్రికుల నుంచి విరాళం వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ ఒక భక్తుడు చేసిన ఫిర్యాదు మేరకు హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. తీర్థయాత్ర సమయంలో బోర్డు నిర్వహణలోని ఇతర దేవాలయాల వద్ద మరుగుదొడ్లు, అన్నదానం వంటి సరైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని టీడీబీని ఆదేశించింది.

# యోగం దక్కేనా?

అమరావతి,మొన్నటి వరకు పార్టీలో ఆయన ఎంత చెప్తే అంత. జిల్లా రాజకీయాల్లో సింగిల్ హ్యాండ్ గణేష్‌లా చక్రం తిప్పేవారు. పార్టీకి, అధినాయకుడికి వీరవిధేయుడు. కానీ ఆ ఫైర్ బ్రాండ్ లీడర్ ప్రభావం ఇప్పుడు తగ్గిపోయింది. పార్టీ బంపర్ విక్టరీ సాధించినప్పుడు ఆయన సీటు త్యాగం చేయాల్సి వచ్చింది. ఎందరికో పదవులు ఇప్పించిన ఆ నేత.. ఇప్పుడు తనకే ఎమ్మెల్సీ పదవి దక్కుతుందోలేదోనని ఎదురుచూసే పరిస్థితి వచ్చింది. ఆ మాజీమంత్రికి మళ్లీ పూర్వవైభవం దక్కబోతోందా.? ఎమ్మెల్సీ రేసులో ఆనయనెంత దూరం.?

కళ్ళ ముందే కుప్పకూలిన రాజకీయ సామ్రాజ్యం..

మొన్నటి వరకు ఒంటి చేత్తో జిల్లా రాజకీయాలను నడిపించిన ట్రాక్ రికార్డు మాజీ మంత్రి దేవినేని ఉమాది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరంతరం పోరాడిన నేతగా కూడా ఆయనకు గుర్తింపు ఉంది. ఒకప్పుడు కృష్ణా జిల్లా టీడీపీలో ఆయన గీసిన గీతను దాటడానికి కూడా ఏ నాయకుడు సాహసించే వారు కాదు. కానీ కళ్ళ ముందే ఆయన రాజకీయ సామ్రాజ్యం కుప్పకూలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ కూడా దక్కని పరిస్థితి. చివరికి ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి కోసం ఎదురు చూడాల్సిన సిచ్యువేషన్‌లో ఉన్నారు దేవినేని ఉమా.సోదరుడు దేవినేని రమణ అకాల మరణంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన ఉమా టీడీపీలో అంచెలంచెలుగా ఎదిగి తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంటే దేవినేని ఉమా.. ఉమా అంటే తెలుగుదేశం పార్టీ అనే స్థాయిలో బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. అయితే ఓడ లు బండ్లు.. బండ్లు ఓడలు అయినట్లు ఉమా రాజకీయ ప్రభావం తగ్గిపోయిం ది. జిల్లా రాజకీయాలను..పార్టీ వ్యవహారాలను తన కనుసైగతో చక్కబెట్టిన ఉమాకు..ఇప్పుడు ఓ పదవి అంటూ లేకుండా పోయింది. గత ఐదేళ్లలో పార్టీలో జరిగిన పరిణామాలు పొలిటికల్‌గా ఆయనను డ్యామేజ్ చేశాయన్న టాక్ ఉంది.

నేను ఉన్నానంటూ ముందుకు వచ్చే నాయకుడు..

వైసీపీ ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేశారు దేవినేని ఉమా. అయినప్పటికీ కృష్ణా జిల్లా టీడీపీలో దేవినేని ప్రాధాన్యత క్రమ క్రమంగా తగ్గిపోయింది. మొన్నటి ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గంలో ఉమాను కాదని వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణప్రసాద్‌కు టికెట్ కట్టబెట్టారు. దేవినేని ఉమాకి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హైకమాండ్ హామీ ఇచ్చింది. దాంతో పార్టీ నిర్ణయానికి కట్టుబడి వసంత కృష్ణప్రసాద్ గెలుపు కోసం పని చేశారాయన. అయితే టీడీపీ పవర్‌లోకి వచ్చాక..ఉమాకు మంచి పదవి దక్కుతుందని ప్రచారం జరుగుతూ వస్తోంది.పార్టీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌లు కూడా దేవినేని ఉమా పట్ల సానుకూలంగా ఉన్నారట. పార్టీలో ఎన్ని అవమానాలు ఎదురైనా ఎన్ని ఇబ్బందులు వచ్చినా అధినేత మాట జవదాటని నాయకుడిగా..పార్టీ పట్ల అంకితభావంతో పని చేసిన నేతగా ఆయనకు ఉన్న గుర్తింపే ఎమ్మెల్సీ పదవిని తెచ్చిపెడుతుందని టీడీపీలో చర్చ జరుగుతోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ ముందుకు వచ్చే నాయకుడు ఉమా అని ద్వితీయ శ్రేణి లీడర్లు చెబుతున్నారు. త్వరలోనే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఖాయమంటూ చర్చించుకుంటున్నారు తెలుగు తమ్ముళ్లు.మైలవరంలో కూడా ఉమా లేని లోటు కనిపిస్తుందని ఆయన అనుచరులు అంటున్నారు. గొల్లపూడి ఆఫీస్‌లో నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా నిమిషాల్లో వాలిపోయేవారట ఉమా. ప్రస్తుతం వసంత కృష్ణప్రసాద్ అందుబాటులో ఉ ఒడటం లేదనేది అక్కడి కార్యకర్తలు చెబుతున్న మాట. అందరూ దేవినేని నివాసానికి వెళ్తున్నప్పటికీ ఆయన సున్నితంగా ఎమ్మెల్యేతో పని చేయించుకోవాలంటూ చెబుతున్నారట. గతంలోలాగా అన్ని వ్యవహారాలు మీద వేసుకోకుండా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి స్పందిస్తున్నారని చెబుతున్నారు ఆయన అనుచరులు.

# అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త



హైదరాబాద్,తెలంగాణ రైతన్నలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. అన్నదాతలారా రైతుబంధును బొంద పెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతు భరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే ఒక పెద్ద దోఖా జరగబోతున్నది! అప్రమత్తంగా వుండాల్సిన సమయం ఇది..! మోసపోకుండా జాగ్రత్తగా వుండాల్సిన సందర్భం ఇదన్నారు.రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదిరించండి! ఆంక్షలు.. కోతలతో సగం మందికి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయండి! ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టండి! కొట్లాట మనకు కొత్తగాదు, బీఆర్ ఎస్ అంటే.. భారత రైతు సమితి%ొ% అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతన్నలకు బహిరంగ లేఖ లేఖ రాశారు."నిన్న శాసనసభలో రైతు భరోసా మీద జరిగిన చర్చను మీరు చూసే వుంటారు! రైతు భరోసా పైనా ఏమీ చెప్పకుండా.. ఎటూ తేల్చకుండా సంబంధంలేని అంశాలపైకి చర్చను మళ్లించి అసలు సంగతిని అతి తెలివితో పక్కదారి పట్టించాడు ముఖ్యమంత్రి! బాగా అలవాటైన అటెన్షన్ డైవర్షన్ జిమ్మిక్కులను ప్రదర్శించాడు! రైతు భరోసా పథకంపైన ఆంక్షలు.. అనుమానాలు.. సందేహాలు వేటికి సమాధానం చెప్పకుండా దాట వేసింది ప్రభుత్వం!అంతేకాదు.. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రైతుబంధు పథకంపై పచ్చి అబద్ధాలతో కూడిన దుష్ప్రచారాన్ని, దాడిని చేసారు! అన్నంపెట్టే రైతును దొంగలా చిత్రించే దుర్మార్గానికి ఒడిగట్టారు! కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే.. కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైంది..! తిండి పెట్టే రైతుకు తొండి చేసి పైసలు ఎగ్గొట్టే పన్నాగం ప్రారంభమైంది! విధివిధానాలు.. మార్గదర్శకాలు ఏమీ సభలో చెప్పకుండా సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తాం అని ఒక మాట చెప్పి తప్పించుకుంది సర్కారు!రైతన్నలారా%ొ% రైతుబంధును బొంద పెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతు భరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే ఒక పెద్ద దోఖా జరగబోతున్నది! అప్రమత్తంగా వుండాల్సిన సమయం ఇది..! మోసపోకుండా జాగ్రత్తగా వుండాల్సిన సందర్భం ఇది! స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం కోసం..ఏవో మాయోపాయాలు చేసి మమ అనిపించి పెట్టుబడి సాయానికి పూర్తిగా ఘోరీ కట్టే ఘోరాలు చేయబోతున్నారు! అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది..! ఇప్పుడు మేల్కోకపోతే భరోసా వుండదు.. గోస మాత్రమే మిగులుతుంది!ఉమ్మడి రాష్ట్రంలో సాగు సంక్షోభంలో మునిగి.. వెన్ను విరిగిన తెలంగాణ అన్నదాతను ఆదుకోవడానికి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక పాలసీలను పథకాలను ప్రవేశపెట్టింది.! తెర్లైన రైతు తేరుకున్నడు.. ఆగమైన ఎవుసం బాగుపడ్డది! ముఖ్యంగా.. రైతుకు రంధి లేకుండా రెండు పంటలకు పెట్టుబడి సాయం అందించేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చడంలో కీలక పాత్ర పోషించింది! రైతు ఎవరి ముందూ పెట్టుబడి కోసం చేయి చాచే దుస్థితి లేకుండా వానాకాలం.. యాసంగి రెండు పంటలకు అవసరమైన పైసలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో పడే ఒక అపురూపమైన ఆలోచన ఆచరణే రైతుబంధు!కుప్పకూలిన వ్యవసాయాన్ని నిలబెట్టాలన్న సంకల్పంతో తేడా చూపకుండా ప్రతి రైతుకూ పెట్టుబడి పైసలు ఇవ్వాలని నిర్ణయించాం! మొత్తం 11 సీజన్లలో 73 వేల కోట్ల రూపాయలను కర్షకుల ఖాతాల్లో జమ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం! అవినీతికి.. లీకేజీలకు తావులేని అతిపెద్ద నగదు బదిలీ పథకం రైతుబంధు! యావత్ ప్రపంచం మెచ్చింది.. దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి! అంతేకాదు%ొ% మరో 28వేల కోట్లు రుణమాఫీ కింద నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లలో పడ్డాయి! ఈ రెండు స్కీమ్ ల ద్వారానే అక్షరాలా లక్ష కోట్ల రూపాయలు అన్నదాతల ఖాతాల్లో డైరెక్ట్ గా జమయ్యాయి! దుక్కి దున్నేవాడి దుఖం తీర్చాలన్న లక్ష్యంలో%ొ% రైతన్న మీద ప్రేమతో ఈ బృహత్ కార్యక్రమాన్ని అమలు చేసాం! ప్రతి పైసాను సద్వినియోగం చేసుకొని..పుట్లకొద్దీ పంటలు పండించి లక్షల కోట్ల సంపద సృష్టించారు మీరు!2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్లైనా అధికారంలోకి రావాలని అన్ని వర్గాలతో పాటు రైతాంగానికి కూడా కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చిన హామీలను గుప్పించింది! కేసీఆర్ ఎకరానికి 10వేలే ఇస్తున్నడు.. మేం పవర్ లోకి వస్తే 15 వేలు ఇస్తామని వాగ్దానం చేసారు! రైతుభరోసా కింద ప్రతి ఎకరానికి ఏడాదికి 15వేలు ఇస్తామని పార్టీ మేనిఫెస్టోలో చెప్పారు! గద్దెనెక్కిన వంద రోజుల్లో తప్పకుండా అమలు చేసి చూపిస్తామని గ్యారెంటీ కార్డులు ఇంటింటికి తిరిగి పంచారు! కాంగ్రెస్ పార్టీ గెలిచి.. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది కాలం గడిచిపోయింది! ఇంతవరకూ రైతు భరోసా జాడా పత్తా లేదు!పదిహేను వేలు ఇయ్యలేదు సరికదా వున్న పదివేలను ఊడగొట్టారు! ఇప్పటికే రెండు పంట సీజన్లు అయిపోయాయి.. మూడో సీజన్ కూడా వచ్చేసింది! ఈ వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారు! నిన్న యాసంగి రూ.2500 కోత వేసారు! ఇప్పటి యాసంగి ఇస్తారో లేదో తెలియదు! మొత్తంగా ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 17,500 రూపాయలను బాకీ పడ్డది రేవంత్ రెడ్డి సర్కారు! అన్నదాతల ఖాతాల్లో పడాల్సిన పైసలు ఇవి! రైతులకు హక్కుగా రావాల్సిన సొమ్ము ఇది! వదులుకోవద్దు!అందుకే ప్రతి రైతు ఈ విషయాన్ని కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలి! ఈ సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తామని చెబుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం! అందరి రైతులకు ఇస్తారా లేదా అని శాసన సభలో ప్రశ్నిస్తే సప్పుడు లేదు సమాధానం లేదు! పైగా రాళ్లు రప్పలకు ఇచ్చి రైతుబంధు ఇచ్చి దుర్వినియోగం చేసారని అడ్డగోలు గా వాదించారు కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు!సర్కారు వైఖరిని గమనిస్తే అర్థంలేని కొర్రీలు .. కోతలు పెట్టి అరకొరగా అమలు చేసి రైతు భరోసా ఇచ్చేసినం అని చెప్పి చేతులు దులుపుకోవాలని కుట్ర చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమైతున్నది! అసలు..కొత్తగా ఈ సంక్రాంతి తరువాత రైతు భరోసా వేసే రాగం ఎందుకు అందుకున్నారు? ఇప్పుడు వేసేది వానాకాలం పైసలా? యాసంగి పైసలా? ఏదానికి ఒకే పంటకు ఇస్తారా.? రెండు పంటలకు వేస్తారా? ఈ కుట్రను కూడా రైతాంగం గుర్తించాలి! ఇప్పుడు వేయాల్సింది ఎకరానికి రూ.7500 కాదు..రూ.17500 అని అన్నదాతలు గట్టిగా అడిగితీరాలి!రైతు భరోసా విధి విధానాలు నిర్ణయిస్తామని కేబినెట్ సబ్ కమిటీ వేసి కాలయాపన చేసారు! జిల్లాల్లో సదస్సులు పెట్టి అభిప్రాయ సేకరణ అంటూ ఇంకొంత కాలం సాగదీసారు! ఎన్నికల ముందు ఎవరి అభిప్రాయాలు తీసుకొని ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి 15వేలు ఇస్తామన్నారు..? ఇప్పుడెందుకు ఈ నాటకాలు! ఎన్నికలు ఏరుదాటగానే తెప్ప తగలేస్తున్నారా? గత ఏడాది కాలంగా లీకులు ఇస్తూ ఇన్ కం టాక్స్ కట్టేవాళ్లకు పాన్ కార్డు వున్న వాళ్లకు రైతుబంధు కట్ అని పత్రికల్లో కథనాలు రాయించారు! లక్షలాది మంది ఉద్యోగులకు ఇక భూమితో బంధం తెంపేస్తారా? బ్యాంకు లోన్లు సులభంగా రావడం కోసం ఐటీ చెల్లించి.. పాన్ కార్డు తీసుకున్న వాళ్లందరి నోట్లో మన్నుకొడతారా?కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకో కుతంత్రం కూడా చేస్తున్నది! కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ మార్గదర్శకాలనే రైతు భరోసా కూడా వర్తింపజేస్తామని చెబుతున్నారు! అదే..గనుక జరిగితే రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా పెట్టుబడి పైసలు రావు! 70 లక్షలకు పైగా రైతన్నలు వుంటే..30 లక్షల మందికి కూడా పీఎం కిసాన్ రావట్లేదు! ప్రతియేటా లబ్ధిదారుల సంఖ్య పడిపోతూనే వుంది! పీఎం కిసాన్ గైడ్ లైన్స్ పెద్ద దగా.. కాంగ్రెస్ దగాకోరులు ఢిల్లీలో పీఎం కిసాన్ మార్గదర్శకాలు వద్దంటారు..గల్లీలో వాటినే ముద్దంటున్నారు!ఇప్పటికే బడేభాయ్ బాటలోనే చోటే భాయ్ నడుస్తున్నడు..రైతు భరోసా విషయంలో కూడా ఆ తోవలోనే పోతే.. 40 లక్షల మంది పైగా అన్నదాతలకు మొండిచెయ్యే గతి! రైతు బంధు మీద కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం అంతా.. రైతు భరోసాకు కోతలు పెట్టే దురుద్దేశంతో చేస్తున్నదే! రూ. 22 వేల కోట్లు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు .. క్రషర్లుకు ఇచ్చారని దుష్టబుద్ధితో దుర్మార్గమైన ప్రచారం చేస్తూ రైతులను అవమానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం!వాస్తవం ఏంటంటే..వానాకాలంలో పోల్చితే యాసంగిలో సాగు తగ్గుతుంది! పత్తి, పసుపు, చెరుకు వంటి పంటలు రెండు సీజన్లు వేయడం సాధ్యంకాదు! కేసీఆర్ ప్రభుత్వం నాడు.. యాసంగిలో కూడా వానాకాలం లెక్క ప్రకారామే రైతుబంధు పైసలు జమ చేసింది! యాసంగిలో వేసిన రైతు బంధు పైసలను దుర్వినియోగం లెక్కల్లో వేసి అన్నదాతలను దొంగలుగా చేసి చూపుతున్నారు..కాంగ్రెస్ గజదొంగలు!ఇప్పుడు సీఎంగా వున్న రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు రెండు పంటలకు కాదు.. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని మయాదారి ముచ్చట్లు చెప్పాడు! ఆ మనిషే ఇప్పుడు.. రెండో పంటకు ఇచ్చిన రైతుబంధుపై తప్పుడు ప్రచారం చేసి కర్షకులను కించ పర్చేలా మాట్లాడుతున్నడు! ఖజానాలో సొమ్మంతా రైతు కొల్లగొట్టినట్టు ప్రచారం చేయడం సమంజసమా? ఐదెకరాలు లోపే ఇస్తామని.. పంటలు వేసారో లేదో సర్వేలు చేసి డబ్బులు వేస్తామని అన్నం పెట్టే రైతు మీద ఆంక్షలు పెట్టడం అనుమానించడం న్యాయమా? బక్క రైతుకే ఎందుకు ఇన్ని షరతులు..!అన్నంపెట్టే వాళ్లంటే అంత అలుసా? ఎన్నికల ముందు.. అందరికీ అన్నీ అని చెప్పి..ఇప్పుడు కొందరికే అని మాట మార్చడం నీతిలేని నీచమైన మోసం కాదా? నిజానికి..రైతుబంధు లబ్ధి దారుల్లో 80 శాతం దళిత గిరిజన బహుజన రైతులే వున్నారు! పదెకరాలు పైబడి వున్న రైతులు 1.3 శాతం మంది మాత్రమే వున్నారు! బీఆర్ ఎస్ ప్రభుత్వం ఈ లెక్కలను పక్కాగా తేల్చింది! ఈ వాస్తవాలను కప్పిపుచ్చి.. రైతుబంధు మీద తప్పుడు ప్రచారం అందుకున్నారు!పంట పెట్టుబడి రైతు హక్కు.. భిక్ష కాదు! రైతుకు ఏమిచ్చినా ఎంతిచ్చినా తక్కువే! విత్తు వేసిన నాటి నుంచి పంట అమ్మేదాకా ఎన్ని గండాలో రైతుకు! రాష్ట్రంలో 47 శాతం మందికి ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ వ్యవసాయం! రెతులు రైతు కూలీల బతుకుదెరువు బాగుండాలంటే వ్యవసాయానికి సబ్సిడీ ఇవ్వాల్సిందే కదా! రైతన్నకు ఇచ్చే సాయాన్ని దానధర్మంగా చూడొద్దు.. భారంగా చూడొద్దు బాధ్యతగా చూడాలి. సీఎం రేవంత్ రెడ్డి.. నాడు ప్రతిపక్షంలో వున్నప్పుడు 22 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి పైసలు గ్యారెంటీ ఇస్తామని బహిరంగ లేఖ రాసాడు! అసలు రైతుతో పాటు..కౌలు తీసుకున్న రైతుకు కూడా ఎకరానికి 15వేలు తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు! ఆ 22 లక్షల మంది కౌలు రైతులు కళ్లల్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు రైతు భరోసా కోసం..! సంక్రాంతి తర్వాత వేసే రైతు భరోసా కౌలు రైతులకు పడుతుందో లేదా అని అడిగితే సర్కారు నుంచి సమాధానం లేదు!చైతన్య వంతమైన తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ సర్కారు ఎత్తులను నక్కజిత్తులను

# కేజ్రీవాల్,ఆప్ సర్కారుపై బీజేపీ ఛార్జిషీట్..



న్యూఢిల్లీ,వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేంద్ర పాలిత ప్రాంతం ఢిల్లీలో రాజకీయాలు హీటెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సారధ్యంలోని ఆప్.. ప్రధాన ప్రతిపక్షం బీజేపీ పరస్పరం విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నాయి. ఈ క్రమంలో ఆప్ సర్కారు, కేజ్రీవాల్ లక్ష్యంగా బీజేపీ చార్జిషీట్ విడుదల చేసింది. కేజ్రీవాల్ అవినీతి కాలుష్యం నుంచి ఢిల్లీని రక్షించాలని ఓటర్లను కోరింది. గతంలో అన్నా హజారేను ముందుపెట్టి కాంగ్రెస్ అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపిన కేజ్రీవాల్.. నేడు అవినీతికి కొత్త ప్రమాణాలను తీసుకొచ్చారంటూ ఆరోపణలు గుప్పించింది. ఢిల్లీలోని పాఠశాలలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారని, కానీ ఏకంగా 2 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారని బీజేపీ ఆరోపించింది.ఢిల్లీలో 24 గంటలపాటు మంచినీరు సరఫరా చేస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ హామీ ఇచ్చింది, కానీ ఢిల్లీ జనమంతా ట్యాంకర్ల ద్వారా నీటిని డబ్బులు వెచ్చించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని బీజేపీ విమర్శించింది. ఢిల్లీలో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోందని, దీనికి ఆప్ ప్రభుత్వ విధానాలే కారణమని నిందించింది. యమునా నదిని శుద్ధి చేయటంలో కేజ్రీవాల్ విఫలమయ్యారంటూ బీజేపీ ఆరోపించింది. అందరికీ మంచినీరు అందించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 'జల్ జీవన్ మిషన్'కు ఢిల్లీ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని పేర్కొంది. కేజ్రీవాల్ హయాంలో వాటర్ బోర్డు కుంభకోణం, క్లాస్ రూమ్ కుంభకోణం, మొహల్లా క్లినిక్ కుంభకోణం, వక్ఫ్ కుంభకోణం, లిక్కర్ కుంభకోణం, డీటీసీ కుంభకోణం ఇలా ఎన్నో స్కామ్‌లు జరిగాయని మండిపడింది.

బీజేపీకి అజెండా లేదు: కేజ్రీవాల్

బీజేపీ విడుదల చేసిన ఛార్జిషీటుపై కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ విషయంలో బీజేపీకి ఎలాంటి అజెండా లేదని, ఆ పార్టీకి కనీసం సీఎం అభ్యర్థి కూడా లేరని మండిపడ్డారు. తనను ఏవిధంగా వేధించాలనే విషయం మాత్రమే బీజేపీకి తెలుసని ఆగ్రహం వ్యక్తం చేవారు. కాగా, కేజ్రీవాల్ అవినీతికి పాల్పడ్డారంటూ బీజేపీ ప్రచారాస్త్రంగా మార్చుకున్న విషయం తెలిసిందే

# ఉన్నత విద్య ఆధునీకరణకు టీబీఐతో ఒప్పందం

అమరావతి,అధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్-టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి. ఫిజిక్స్ వాలా ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో ఏఐ-ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ ... యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొవేషన్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు, రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్-అండ్-స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్సిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్య అందుబాటులోకి వస్తుంది. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమల డిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టిసారిస్తుందని చెప్పారు. అధునాతన సాంకేతికత, విద్యను ఏకీకృతం చేయడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ కృషి చేస్తుందని చెప్పారు. ఏఐలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక, నెక్స్ట్ జనరేషన్ నైపుణ్యాలకు మార్గం సుగమం చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం )పై సంతకం చేసింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఏపీ ఉన్నత విద్యలో చేయాల్సిన మార్పులపై టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే విద్యా విధానాలను గుర్తిస్తుంది. విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో తృతీయ విద్య ల్యాండ్ స్కేప్ ను మెరుగుపర్చడానికి కృషిచేస్తుంది. ఏపీలో సమగ్ర, స్థిరమైన ఆర్థికవృద్ధి వేదిక ఏర్పాటుకు అవసరమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ప్రస్తుత వ్యవస్థలో నైపుణ్య అంతరాలను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విధానాలను అమలుచేసేందుకు ఏపీ ప్రభుత్వంతో టీబీఐ కలసి పనిచేస్తుంది. ఇందుకు అవసరమైన సమగ్ర రోడ్ మ్యాప్ ను అభివృద్ధి చేయడంలో సహకరిస్తుంది.

# ఇరకాటంలో పెడుతుందా?

హైదరాబాద్,తెలంగాణ ప్రభుత్వం కొత్త సినిమాల బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లపై కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేసారు. తాను సీఎం పదవిలో ఉన్నన్ని రోజులు ఎలాంటి బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్లు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వనని అన్నారు. ఎంత పెద్ద హీరో అయినా, భారీ బడ్జెట్‌తో తీసినా బెనిఫిట్ షోలకు మాత్రం అనుమతి ఇవ్వబోమని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తేల్చిచెప్పారు. స్వాతంత్ర్య పోరాటానికి, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన సినిమాల విషయంలో అలోచించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. దీంతో ఈ విషయం మీద ఏపీ ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి వరకూ తెలుగు సినీ పరిశ్రమకు ఫేవర్ గా ఉంటూ వచ్చాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, సినిమాలకు బెనిఫిట్ షోల అనుమతి లభిస్తోంది. టికెట్ ధరల పెంపుపై సానుకూలంగా స్పందిస్తూ వస్తోంది. ఇటీవల కాలంలో వచ్చిన 'కల్కి' 'దేవర' 'పుష్ప 2' లాంటి పెద్ద సినిమాలకి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ టికెట్ రేట్లు పెంచుకునేందుకు, బెనిఫిట్ షోలకు రెండు ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చాయి. అయితే 'పుష్ప 2' ప్రీమియర్ షో సమయంలో హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న ఘటన, తదనంతర పరిణామాలతో తెలంగాణ ప్రభుత్వం ఇకపై బెనిఫిట్ షోలు, స్పెషల్ టికెట్ రేట్లు ఉండవని ప్రకటించింది. ఇది పరోక్షంగా ఏపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.'పుష్ప 2' సినిమాకి భారీగా టికెట్ రేట్లు పెంచుకోడానికి పర్మిషన్ ఇవ్వడంతో, సామాన్య ప్రజానీకానికి సినీ వినోదం అందుబాటులో లేకుండా చేస్తున్నారనే విమర్శలు వచ్చాయి. అయితే తెలంగాణాలో బెనిఫిట్ షోలు బ్యాన్ చేస్తున్నారనే విషయాన్ని పక్కన పెడితే, టికెట్ రేట్ల పెంపుపై ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సామాన్యుల నుంచి మద్దతు లభిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు అందుబాటులో ఉండేలా సినిమా టికెట్ ధరలు ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ లో రేట్లు పెంచుకోడానికి అనుమతిస్తే అది ప్రభుత్వంపై విమర్శలకు ఆస్కారం ఇచ్చినట్లే అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలా ముందుకు వెళ్తారో అనే చర్చలు జరుగుతున్నాయి. సంక్రాంతికి టాలీవుడ్ లో పలు పెద్ద సినిమాలు విడుదల కాబోతున్నాయి. రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్', నందమూరి బాలకృష్ణ 'డాకు మహారాజ్', వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలు పెద్ద పండక్కి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. వీటికి తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ షోలకు, టికెట్ రేట్ల పెంపుకు అనుమతి ఇవ్వకపోతే ఓపెనింగ్ కలెక్షన్స్ మీద ప్రభావం పడే అవకాశం ఉంది. బెనిఫిట్ షోస్ రద్దు, టికెట్ రేట్లు పెంపు లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 1 గంటకు తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం అందుతోంది.మరోవైపు దిల్ రాజు సినిమాలకు టికెట్ హైక్స్, బెనిఫిట్ షోస్ ఇస్తే తమకు కూడా ఇస్తారని సితార నిర్మాత సూర్యదేవర నాగవంశీ అంటున్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు సంక్రాంతికి రిలీజ్ అవుతున్నాయి. నాగవంశీ నిర్మించిన 'డాకు మహారాజ్' కూడా అదే సీజన్ లో షెడ్యూల్ చేయబడింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో దిల్ రాజు సినిమాలకు టికెట్ రేట్లు, బెనిఫిట్ షోలు ఇస్తే తమకు కూడా ఇస్తారని నాగవంశీ వ్యాఖ్యానించారు.అయితే ఏపీలో సినీ ఇండస్ట్రీకి తప్పకుండా ప్రత్యేక రాయితీలు ఉంటాయని నిర్మాత ఆశాభావం వ్యక్తం చేసారు. "ప్రభుత్వం వైపు నుంచి ఇండస్ట్రీకి ఫుల్ సపోర్ట్ ఉంటుందని అధికారంలోకి వచ్చిన వెంటనే ఫస్ట్

# కడప కార్పోరేషన్‌లో రసాభాస..



కడప,కడప నగర కార్పోరేషన్ సర్వసభ్య సమావేశం వేళ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కుర్చీ వ్యవహారంతో గందరగోళం నెలకొంది. సమావేశంలో ఎమ్ఎల్యే మాధవీరెడ్డికి కుర్చీ వేయకపోవడంతో టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగారు దీంతో అక్కడ కొంత ఉద్రిక్తత ఏర్పడింది. సమావేశానికి ముందే కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మేయర్ డౌన్ డౌన్ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్‌సీపీ పాలక వర్గం, కడప ఎమ్మెల్యే మాధవి మధ్య కుర్చీ వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో మేయర్, ఎమ్మెల్యేమాటల యుద్ధం జరిగింది. కాగా కడప కార్పొరేషన్‌లో తనకు కుర్చీ లేకపోవడంతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి నిలబడే నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేషన్ గేటు బయట టీడీపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మహిళలను గౌరవించాలని ఎమ్మెల్యేకు మద్దతుగా వారు ఆందోళనకు దిగారు. జయశ్రీ పేరుతో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నది ఎవరని మాధవి రెడ్డి ప్రశ్నించారు. గందరగోళం నేపథ్యంలో మేయర్ పోడియం వద్ద వైఎస్సార్‌సీపీ, టీడీపీ కార్పొరేటర్లు బైఠాయించి నిరసన చేపట్టారు. గతంలో కూడా కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. మేయర్ ఛాంబర్‌లో ఎమ్మెల్యే మాధవి రెడ్డికి కుర్చీ వేయకుండా అవమానించారు. ఇప్పుడు కూడా ఆమె నిరసన తెలుపుతూ నిల్చొని మాట్లాడుతుండగా మేయర్ సురేశ్, కార్పొరేటర్లు అడ్డుకున్నారు. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా మాట్లాడే అవకాశం తనకు ఉందని మాధవి అన్నారు.గత సమావేశాల్లో వైఎస్సార్‌సీపీ మేయర్ తనకు కుర్చీ వేయకుండా అవమానించారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా సమావేశాలకు ముందు కార్పొరేషన్ ఆఫీసు వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకు దిగిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. కడప కార్పొరేషన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. కాగా ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో 8 మంది కార్పోరేటర్లు చేరారు. సోమవారం ఉదయం 11 గంటలకు నగర కార్పోరేషన్ సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో కూడా ఎమ్మెల్యే మాధవి రెడ్డికి మేయర్ చాంబర్‌లో కూర్చీ వేయలేదు. మేయర్ సురేష్ బాబు, మాధవి రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది.

మహిళను అవమానిస్తారా.. ఇక్కడ కుర్చీ మీరు లాగేసినా ప్రజలు తనకు కుర్చీ ఇచ్చారని, కుర్చీల కోసం పోరాడాల్సిన అవసరం తనకు లేదని ఎమ్మెల్యే అన్నారు. సమావేశమంతా నిల్చొని మాట్లాడే శక్తి తనకుందన్నారు. మేయర్‌కు ఈ సలహా ఎవరు ఇచ్చారో తెలియదు కానీ, కడప నియోజక వర్గంలోని మహిళలను అవమానిస్తే.. వాళ్ల నాయకుడు సంతోషిస్తాడో.. లేకపోతే మేయర్, కార్పొరేటర్ల కుర్చీలు తీసివేస్తారేమో అన్న భయం పట్టుకుందో తెలియదుగానీ కుర్చీలాట మొదలెట్టారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ క్రమంలో సమావేశంలో గందరగోళం నెలకొంది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ, మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు నిరసన తెలిపారు. దీంతో కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది.

సమావేశానికి హాజరైన స్థానిక తెదేపా ఎమ్మెల్యే మాధవీరెడ్డికి వేదికపై కుర్చీ ఏర్పాటు చేయలేదు. దీంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనూ ఇలాగే చేశారంటూ మండిపడ్డారు.ఈ సందర్భంగా మాధవీరెడ్డి మాట్లాడుతూ వైకాపాకు చెందిన మేయర్ సురేశ్‌బాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మహిళను మేయర్ అవమానపరుస్తున్నారు. మహిళను అవమానిస్తే మీ నాయకుడు సంతోషిస్తారేమో. తన కుర్చీని లాగేస్తారని మేయర్ భయపడుతున్నట్లున్నారు. అందుకే ఆయన కుర్చీలాట ఆడుతున్నారు. విచక్షణాధికారం ఉందని మేయర్ విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఆయనకు మహిళలంటే చిన్నచూపు. అందుకే మహిళలను నిలబెట్టారు. వైకాపా పాలనలో కుడి, ఎడమ వైపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేలకు కుర్చీ వేయకపోవడంలో ఆంతర్యమేంటి? కడప అభివృద్ధిని కుంటుపరిచారు. ఇక్కడ జరిగిన అవినీతిపై మాట్లాడాలి. అవినీతిపై చర్చిస్తారనే సమావేశాలు జరగకుండా చేస్తున్నారు' అని మాధవీరెడ్డి విమర్శించారు. ఈ క్రమంలో మేయర్ సురేశ్ బాబు, ఎమ్మెల్యే మాధవీరెడ్డికి మధ్య వాదోపవాదాలు సాగాయి. కుర్చీ లేకపోవడంతో ఎమ్మెల్యే నిలబడే ఉన్నారు. మేయర్ కుర్చీకి ఒక వైపు తెదేపా, మరో వైపు వైకాపా కార్పొరేటర్లు నిల్చొని నిరసన తెలిపారు. మేయర్ కుర్చీ వెనక ఇరుపక్షాల వాదోపవాదనలు సాగాయి. పోటాపోటీ నినాదాలతో సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. తెదేపా, వైకాపా కార్పొరేటర్ల మధ్య తోపులాట చోటుచేసుకుంది. మేయర్‌కు క్షమాపణ చెప్పాలంటూ వైకాపా కార్పొరేటర్లు కింద బైఠాయించి నిరసన తెలిపారు. ఇదే సందర్భంగా సమావేశానికి ఆటంకం కలిగిస్తున్నారంటూ వైకాపా నుంచి తెదేపాలోకి వెళ్లిన ఏడుగురు కార్పొరేటర్లను సస్పెండ్ చేస్తున్నట్లు మేయర్ సురేశ్‌బాబు ప్రకటించారు. వైకాపా కార్పొరేటర్లను కూడా సస్పెండ్ చేయాలని తెదేపా సభ్యులు డిమాండ్ చేశారు. మరోవైపు ఎమ్మెల్యేకు కుర్చీ ఇవ్వకపోవడంతో నగరపాలక సంస్థ కార్యాలయం బయట ఆమె వెంట వచ్చిన కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. మేయర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. మహిళను గౌరవించాలని డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయ పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు.

# తెలంగాణ పాలిటిక్స్‌ను మలుపు తిప్పిన "పుష్ప"..

హైదరాబాద్,వైల్డ్‌ఫైర్ కాదు.. పొలిటికల్ ఫైర్ ! పుష్ప రేపిన మంటలతో.. తెలంగాణ పాలిటిక్స్ కొత్త మలుపు తీసుకున్నాయ్. ఎప్పుడూ లేని విధంగా.. సినిమా ఇండస్ట్రీ కేంద్రంగాతెలంగాణలో రెండు జాతీయ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అల్లు అర్జున్‌ను, ఇండస్ట్రీని తప్పు పడుతూ సీఎం రేవంత్‌తో సహా కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తుంటే.. బన్నీకి మద్దతుగా నిలుస్తూ హస్తం పార్టీకి బీజేపీ కౌంటర్ వేస్తోంది. రెండు పార్టీల మధ్య జరుగుతున్న పొలిటికల్ యుద్ధం ఏంటి..? వార్ వెనక అసలు స్ట్రాటజీ వేరే ఉందా.. వాళ్ల యుద్ధం సరే ఇప్పుడు ఇండస్ట్రీ పరిస్థితేంటి?ఎప్పుడూ చూడని సీన్ ఇది.. ఎన్నడూ లేని పరిస్థితి ఇది. తెలంగాణ రాజకీయంలో కొత్త పరిణామాలు కనిపిస్తున్నాయ్. పుష్ప రచ్చతో ఇది వైల్డ్‌ఫైర్ కాదు.. పొలిటికల్ ఫైర్ అనిపిస్తోంది. పుష్ప-2 బెనిఫిట్ షో చూసేందుకు ఫ్యామిలీతో కలిసి హీరో బన్నీ.. హైదరాబాద్ సంధ్య థియేటర్‌కు వెళ్లగా.. ఆ సమయంలో తొక్కిసలాట జరిగింది.

రాజకీయ యుద్ధం దిశగా మలుపు

ఈ ఘటనలోరాజకీయ యుద్ధం దిశగా మలుపు రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. తొక్కిసలాట ఘటనను సీరియస్‌గా తీసుకున్న రేవంత్ సర్కార్.. రేవతి మరణానికి కారణమంటూ హీరో అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేయడం.. ఆ తర్వాత ఆయనను అరెస్ట్ చేయడం చకచకా జరిగిపోయాయ్. కట్ చేస్తే.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ వ్యాఖ్యలతో వివాదం మరింత రాజుకుంది. రాజకీయ యుద్ధం దిశగా మలుపు తిరిగింది.తొక్కిసలాట ఘటనను అసెంబ్లీలో ప్రస్తావించిన రేవంత్.. హీరో బన్నీతో పాటు.. సినిమా ఇండస్ట్రీ తీరును తప్పుబట్టారు. ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపు ఉండబోవని క్లియర్‌గా చెప్పేశారు. ఐతే ఆ తర్వాత బన్నీ ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. తొక్కిసలాట రోజు పరిస్థితులను వివరించే ప్రయత్నం చేయగా.. సీన్ మరింత వైల్డ్‌గా మారింది. బన్నీ తీరుపై కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తుండగా.. ఓయూ విద్యార్థి నేతలు అతని ఇంటిపై దాడులకు దిగారు.తొక్కిసలాట ఘటన.. ఆ తర్వాత పరిణామాలు.. కాంగ్రెస్ ఘాటు విమర్శలతో.. పరిస్థితి హాట్‌హాట్‌గా మారింది. ఐతే రేవంత్ సర్కార్‌కు కౌంటర్‌గా బీజేపీ రంగంలోకి దిగడంతో.. సీన్ పొలిటికల్ కోర్టులోకి చేరింది. అల్లు అర్జున్ అరెస్ట్ ఘటనపై.. కాంగ్రెస్ నాయకత్వంపై మొదటి నుంచి బీజేపీ విమర్శలు ఎక్కుపెడుతోంది. అసెంబ్లీ ఎపిసోడ్ తర్వాత బీజేపీ నేతలు ఒక్కొక్కరుగా సీఎం రేవంత్‌ను టార్గెట్ చేయడం మొదలుపెట్టారు.ప్రభుత్వం కావాలనే సినీ ఇండస్ట్రీని ఇబ్బందులకు గురి చేస్తోందని.. కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు గుప్పించారు. సంధ్య థియేటర్ ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్ వ్యక్తిగతంగా కక్షసాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పాలమూరు ఎంపీ డీకే అరుణ కూడా.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టారు.



మనసులో ఏదో పెట్టుకొని మరేదో విధంగా రేవంత్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బన్నీ నివాసంపై దాడులకు దిగడంతో.. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా పోయాయని విమర్శించారు. సినీ పరిశ్రమను ఇబ్బందులకు గురి చేయడం కరెక్ట్ కాదంటూ మరో ఎంపీ లక్ష్మణ్.. కాంగ్రెస్ సర్కార్ మీద విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ పొలిటికల్ ఎటాక్

సినిమా ఇండస్ట్రీకి బీజేపీ నేతలు మద్దతుగా నిలుస్తుండడంతో.. కాంగ్రెస్ పొలిటికల్ ఎటాక్ స్టార్ట్ చేసింది. తమ ప్రభుత్వం పేదలు, సామాన్యుల పక్షాన నిలుస్తుంటే.. బీజేపీ మాత్రం సినీ ఇండస్ట్రీ వైపు నిలవడం ఏంటని ప్రశ్నిస్తోంది. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తూ.. వత్తాసు పలుకుతోందంటూ హస్తం పార్టీ నేతలు ఘాటు విమర్శలు గుప్పిస్తున్నారు.దీంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చాప్టర్ స్టార్ట్ అయినట్లు కనిపిస్తోంది. ఓ వైపు రాజకీయంగా యుద్ధం సాగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీని మరో టెన్షన్ వెంటాడుతోంది. ఇకపై బెనిఫిట్ షోలతో పాటు.. టికెట్ ధరల పెంపు ఉండబోదని సీఎం రేవంత్ స్పష్టం చేయడంతోసినిమా పరిశ్రమ పెద్దలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అసలే రాబోయేది సంక్రాంతి సీజన్.పెద్దహీరోల సినిమాలు క్యూలో ఉన్నాయ్. ఇలాంటి సమయంలో టికెట్ ధరల పెంపు లేకపోతే.. రెవెన్యూ మీద భారీగా ప్రభావం పడే చాన్స్ ఉంటుంది. దీంతో ప్రభుత్వ పెద్దలను కూల్ చేసేందుకు.. ఇష్యూను సెటిల్ చేసేందుకు.. NDAలో భాగస్వామి అయిన పవన్‌ను కలిసేందుకు.. ఇండస్ట్రీ ప్రముఖులు ప్రయత్నాలు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఏపీ డిప్యూటీ సీఎం పవన్.. సినీరంగానికి చెందిన వ్యక్తి కావడంతో.. ఆయనతో సంప్రదింపులు జరపాలని కూడా భావిస్తున్నారట.సంధ్య థియేటర్ ఘటన, సినీ ఇండస్ట్రీ వ్యవహారం రోజురోజుకు రాజకీయరంగు పులుముకుంటోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీలా మారింది. ఇక నెక్స్ సినీ పెద్దలు జనసేన అధినేతను కలుస్తుండటంతో.. ఈ వ్యవహారం ఇండియా కూటమి వర్సెస్ ఎన్డీయే కూటమి అన్న చందంగా మారుతుందా అనే చర్చ మొదలైంది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నెం సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,సినీ తారలు సినిమాల్లోనే కాదు నిజ జీవితంలో కూడా నటిస్తున్నారని ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి గాటుగా అన్నారు. ప్రజలకు కష్టాలు వస్తే రామ్ చరణ్, అల్లు అర్జున్ వస్తారని నమ్మకం లేదని.. ఈ నటుల కంటే సోనూ సూద్ నయమన్నారు. ఈ నటుల కంటే సమంత, మంచు లక్ష్మి ఎంతో ఆదర్శంగా ఉంటారని తెలిపారు. వందల కోట్ల పారితోషికం తీసుకుంటూ కృత్రిమ సమాజంలో బతుకుతున్నారన్నారు. పిల్లలకు పుస్తకాలు ఇద్దామని అంటే తనకేం వస్తుందని ఒక నటుడు అన్నారన్నారు. సినీతారలు రాతి హృదయంతో ఉంటారంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయాలు అల్లు అర్జున్ వివాదం చుట్టూనే తిరుగుతున్నాయి. అల్లు అర్జున్‌పై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. గొప్ప వాళ్ళం అని విర్రవీగే సినీ నటులకు ఎమ్మెల్యే యెన్నెం సూటి ప్రశ్న వేశారు. సినీ నటులు ఎవరైనా స్కూళ్లను, హాస్పిటల్స్‌ను దత్తత తీసుకున్నారా అని నిలదీశారు. సామాజిక అంశాలపై స్పందించడానికి కూడా సినీ నటులు డబ్బులు వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముప్పై వేల జీతం వచ్చినా మూడు వేల రూపాయలతో టికెట్ కొని సినీతారల స్టార్ డం కాపాడుతున్నారని అన్నారు. అర్ధరాత్రి పబ్బుల్లో, గోవాలో పార్టీల్లో నటులు ఉంటారన్నారు. ప్రజలకు ఇబ్బందులు వస్తే కనీసం ఒక్కరూ కూడా స్పందించరని మండిపడ్డారు. పాపులారిటీలో సినీ నటుల కంటే రాజకీయ నాయకులు తక్కువగా కనిపిస్తారు కానీ ప్రజా సంబంధాల విషయంలో తామే చాలా బెటర్ అని అన్నారు. ప్రజలను



మనుషులుగా చూడాలని ఎమ్మెల్యే హితవుపలికారు. తమిళ నటులకు ఉన్న సామాజిక స్పృహ తెలుగు నటులకు ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇండియాలో రికార్డు హిట్స్ ఇచ్చాం కదా అని అన్నారు. వైద్యానికి, చదువుకి దాచుకున్న డబ్బులతో వాళ్ళ సినిమాలకి వెళ్తే అభిమానుల గుండెల్లో గుణపాలు దించుతున్నారంటూ విరుచుకుపడ్డారు. తెలంగాణ నటులను, టెక్నిషియన్లను రెండు మూడు కుటుంబాలు తొక్కేస్తున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ వాళ్ళకి ఎన్ని అవకాశాలు ఇచ్చారో లెక్క తీద్దామా అని అన్నారు. 'సినీ ఇండస్ట్రీ నుంచి ఎవరైనా చర్చకు వస్తే నేను తెలంగాణకు జరిగిన అన్యాయంపై లెక్కలు బయట పెట్టడానికి రెడీ' అంటూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.

# అసలు నర్సాపూర్‌లో ఏం జరుగుతోంది?



హైదరాబాద్,నర్సాపూర్.. ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోట. ఐతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ.. ఈ నియోజకవర్గంలో హస్తం పార్టీ విజయం అందుకోలేకపోయింది. 2023లో గట్టి ప్రయత్నమే చేసినా.. కారు స్పీడ్‌కు బ్రేక్‌లు వేయలేకపోయింది. అలాంటి నర్సాపూర్‌లో గ్రూప్ రాజకీయాలు.. హస్తం పార్టీని ఇబ్బంది పెడుతున్నాయ్. ముగ్గురు నేతలు ఎవరికి వారే అన్నట్లుగా గ్రూప్ పాలిటిక్స్ నడిపిస్తున్నారనే టాక్ నడుస్తోంది. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త టెన్షన్ మొదలైంది. ఇంతకీ నర్సాపూర్‌లో ఏం జరుగుతోంది.నర్సాపూర్ కాంగ్రెస్‌ను గ్రూప్ తగాదాలు టెన్షన్ పెడుతున్నాయ్. ముగ్గురు నేతలు.. ఎవరికివారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో.. ఎవరిని ఫాలో కావాలో, ఏం చేయాలో తెలియక.. కేడర్ తెగ కన్ఫ్యూజ్ అయిపోతుందని టాక్. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరిన మదన్ రెడ్డి.. ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఆవుల రాజిరెడ్డితో పాటు.. మరో నేత ఆంజనేయ గౌడ్.. ముగ్గురు నేతలూ ఎవరికి వారే గ్రూప్ రాజకీయాలు చేస్తూ.. కేడర్‌ను తికమక పెడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లోకి ఎందుకు చేరానా అనే నిర్వేదంలోకి మదన్ రెడ్డి వెళ్లారంటూ.. నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయ్.

అస్తవ్యస్తంగా పార్టీ పరిస్థితి?

నర్సాపూర్ నియోఅస్తవ్యస్తంగా జవర్గ ఇంచార్జిగా ఉన్న ఆవుల రాజిరెడ్డి వ్యవహారం.. మదన్ రెడ్డి, ఆంజనేయ గౌడ్‌కు చిరాకు తెప్పిస్తున్నాయట. దీంతో హస్తం పార్టీ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. 2023 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని పక్కనపెట్టి.. సునీతా లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. దీంతో కారు పార్టీ మీద అలిగిన మదన్.. హస్తం గూటికి చేరుకున్నారు. ఐతే కాంగ్రెస్‌లో పరిస్థితులపై ఆయన అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. సీనియర్ నాయకుడైన తనకు.. పార్టీలో ప్రాధాన్యత ఇవ్వటం లేదని వాపోతున్నారు. దీంతో మదన్ రెడ్డి తిరిగి బీఆర్ఎస్‌లోకి వెళ్తారా అనే చర్చ మొదలైంది.మదన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలు, నేతలు పరిస్థితి కూడా దాదాపు ఇలానే ఉందనే చర్చ జరుగుతోంది. ఆవుల రాజిరెడ్డి తీరుపై మరో నేత ఆంజనేయ గౌడ్ కూడా సీరియస్‌గా ఉన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఉన్నా.. నియోజకవర్గ కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం లేదని గుర్రుగా ఉన్నారని తెలుస్తోంది. అలక పాన్పు ఎక్కి ఒకరు.. అసంతృప్తితో మరొకరు.. దీంతో మూడుముక్కలాట అన్నట్లుగా కాంగ్రెస్‌లో పరిస్థితి తయారైంది. ఇదే ఇప్పుడు హస్తం పార్టీ కార్యకర్తలను టెన్షన్ పెడుతోందనేది లోకల్ కేడర్ టాక్..

గ్రౌండ్ లెవల్‌లో పార్టీ మరింత వీక్ అయ్యే ప్రమాదం

కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నియోజకవర్గాల్లో నర్సాపూర్ ఒకటి. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ హస్తం పార్టీ విజయం సాధించలేదు. నర్సాపూర్‌లో బీఆర్ఎస్ చాలా స్ట్రాంగ్. ఐతే గ్రూప్ తగాదాలు ఇలానే కొనసాగితే.. గ్రౌండ్ లెవల్‌లో పార్టీ మరింత వీక్ అయ్యే ప్రమాదం ఉంటుందని కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన కనిపిస్తోంది. ఇక ఆవుల రాజిరెడ్డి వ్యవహారంపై.. సొంత పార్టీలోనే విమర్శలు వినిపిస్తున్నాయ్.కనీసం ఫోన్‌లో కూడా ఎవరికీ అందుబాటులో ఉండరని.. ప్రభుత్వ పథకాలను జనాల్లోకి తీసుకెళ్లడంలో విఫలం అవుతున్నారని.. సొంత పార్టీలోనే విమర్శలు వినిపిస్తున్నాయ్. ఐతే నియోజకవర్గానికి చెందిన ముగ్గురు కీలక నేతల మధ్య సరైన సఖ్యత, సమన్వయం లేదు. అధిష్టానం ఇప్పటికైనా చొరవ తీసుకొని సఖ్యత కుదర్చకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ ప్రభావం పడే అవకాశం ఉందని.. హస్తం పార్టీ నేతలు అంటున్నారు.ముగ్గురు నేతలు.. అప్పుడప్పుడు వేదికల మీద కనిపిస్తున్నా.. కలిసిపోయినట్లు అనిపిస్తున్నా.. గ్రూప్ రాజకీయాలు మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ ముగ్గురికి తోడు.. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఈ మధ్యే బాధ్యతలు తీసుకున్న సుహాసిని కూడా ఓ వర్గాన్ని కూడగట్టుకుంటున్నారు. ఏమైనా మూక చెదిరి మూడు ముఠాలైంది అన్నట్లుగా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మారింది. అధిష్టానం జాగ్రత్తలు తీసుకోకపోతే.. పార్టీ పరిస్థితి మరింత బలహీనం అయ్యే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.

# బీజేపీ,ఈసీపై సీఎం స్టాలిన్ సంచలన ఆరోపణ!



చెన్నై: కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం కారణంగా ప్రజాస్వామ్యం తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటోందన్నారు. అలాగే, రాజ్యాంగం ప్రాథమిక లక్షణాలను కేంద్రం నాశనం చేస్తోందని కామెంట్స్ చేశారు.తమిళనాడు సీఎం స్టాలిన్ ట్విట్టర? వేదికగా కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా స్టాలిన్.. కేంద్రం ఎన్నికల నియమావళికి నిర్లక్ష్యపూరిత సవరణ చేసింది. ఎన్నికల పారదర్శకతను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకుంటోంది. కేంద్రం నిర్ణయాలతో ప్రజాస్వామ్యం తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ఎన్నికల నియమావళిలోని సెక్షన్ 93(2)(ఎ) సవరణతో ఎన్నికల్లో ఆందోళన కలుగుతోందన్నారు.అలాగే, ఎన్నికల బూత్‌లోని సీసీటీవీ ఫుటేజీని సమకూర్చాలని పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం సీసీటీవీ ఫుటేజీతో సహా ఎన్నికల పత్రాలను బహిరంగంగా తనిఖీ చేయకుండా ఈ సవరణను తీసుకొచ్చింది. రాజ్యాంగం ప్రాథమిక లక్షణాలలో ఒక దానిని బీజేపీ నాశనం చేసింది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై ఆందోళన నెలకొంది. భారత ఎన్నికల సంఘం మోదీ ప్రభుత్వ ఒత్తిడికి లొంగిపోయింది. ఎన్నికల సంఘం తీరు దిగ్భ్రాంతికరం' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఫెర్రీ ప్రమాద ఘటనలో సాంకేతిక లోపం

ముంబయి,అరేబియా సముద్ర జలాల్లో ఇటీవల పర్యటకుల ఫెర్రీని నౌకాదళానికి చెందిన ఓ స్పీడ్ బోటు ఢీకొట్టిన ఘటనలో 15 మంది మృతి చెందారు. దీనికి సంబంధించి కీలక విషయాలు వెల్లడయ్యాయి. స్టీరింగ్‌లో సాంకేతికలోపం తలెత్తడం, వేగాన్ని నియంత్రించే థ్రోటల్ క్వాడ్రంట్ కూడా సరిగా పని చేయకపోవడమే ఈ ప్రమాదానికి కారణమంటూ నౌకాదళ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఈ లోపాల గురించి క్రూ సిబ్బందికి ముందే అవగాహన ఉందని సమాచారం.గత వారం ముంబయి తీరం సమీపంలోని ప్రసిద్ధ ఎలిఫెంటా దీవిని సందర్శించేందుకు వెళ్తున్న పర్యటకుల ఫెర్రీని ఇంజిన్ ట్రయల్స్‌లో భాగంగా అతివేగంతో వెళ్లిన బోట్ ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. అప్పుడు ఫెర్రీలో 113 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో 98 మందిని రక్షించారు. నిబంధనల ప్రకారం.. అందులో 84 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది మాత్రమే ఎక్కాల్సిఉంది. ఈ ఘటనపై మహారాష్ట్ర మారిటైమ్ బోర్డ్ దర్యాప్తు చేపడుతోంది. ఫెర్రీ లైసెన్స్ రద్దు చేసింది. అలాగే కొలాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో నేవీ బోట్ డ్రైవర్‌పై కేసు నమోదైంది.

# స్థానికులకు జనవరి 5 నుంచి దర్శన టోకెన్లు !

తిరుపతివచ్చే ఏడాది జనవరి ఐద నుంచి తిరుపతి స్థానికులకు దర్శన కోటా టోకెన్లను జారీ చేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రకటించింది. టీటీడీ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు తిరుపతిలోని స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ మొదటి మంగళవారం తిరుపతి స్థానికులు శ్రీవారి దర్శనం కల్పించేందుకు వీలుగా జనవరి 5న (ఆదివారం) తిరుపతి మహతి ఆడిటోరియం, తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో దర్శన టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలిపారు.తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలలోని స్థానికులు టోకెన్లు పొందేందుకు తమ ఒరిజినల్ ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.



Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com